## క్లుప్తంగా

### పైడిమాంబ ఆలయంలో పారాయణం


ఆలయంలో పారాయణ చేస్తున్న బొర్రమాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధులు

అగనంపూడి: అగనంపూడికి చెందిన బొర్ర మాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధులు విజయనగరంలోని పైడిమాంబ అమ్మవారి ఆలయంలో మంగళవారం లలిత, విష్ణు సహస్ర నామాలు పారాయణం చేశారు. పైడిత ల్లి సిరిమానోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వ హించిన ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ సేవా సమితి అధ్యక్షుడు చిత్తా రామారావు ఆధ్వర్యంలో 50 మంది పారాయణ బృంద ప్రతినిధులు పాల్గొన్నారు.

### యోగ సాధకులకు అవార్డులు


విజేతలతో యోగా గురువు కనకరావు

ఉక్కునగరం: యోగా పోటీల్లో స్టీల్‌ప్లాంట్ యోగ సాధకులకు అవార్డులు లభించాయి. ఆంధ్రా యూనివర్సిటీ యోగా విలేజ్ వేదికగా ఆదివారం నిర్వహించిన ఉత్తర కోస్తా జిల్లాల యోగా పోటీల్లో ఉక్కునగరం యోగా గురువు కనకరావు శిష్యులు 15 మంది పాల్గొనగా, 8 మంది విజేతలుగా నిలిచారు. వివిధ విభాగాల వారిగా పిల్లలకు, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా నిర్వహించిన ఈ పోటీల్లో ఇద్దరు ప్రథమ బహుమతిని, ఇద్దరు ద్వితీయ బహుమతిని మిగిలినవారు ఇతర బహుమతు లను గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భం గా సోమవారం ఉక్కునగరం యోగా కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో విజేతలను కనక రావు అభినందించారు.

### పొదుపుపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

పెదగంట్యాడ: విద్యార్థి దశలోనే పొదుపుపై అవగాహన కల్పించడం ద్వారా వారికి బం గారు భవిష్యత్తు అందించిన వారమవు తామని అప్పికొండ ప్రాంతంలోని చేపలపా లెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు కూరపాటి వినో ద్‌కుమార్ అన్నారు. ప్రపంచ పొదుపు దినో త్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పొదుపు ఆవశ్యకతను వివరించారు. ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయుడు బుడగట్ల హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

### 'ఉక్కు కార్మికులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి'

ఉక్కునగరం: స్టీల్ కార్మికులకు ఒకటో తేదీన జీతాలు కచ్చితంగా చెల్లించాలని స్టీల్ ఐఎన్‌టీ యూసీ మిత్ర పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ఉక్కు హెచ్‌ఆర్ సీజీఎం జి.గాంధీతో యూనియన్ నాయకులు మంగళవారం సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా సీజీఎం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆరు నెలలకే దాదాపు రూ. 1880 కోట్లు నష్టాలు ఉన్నాయని ప్రతికూల పరిస్థితులు తెలియజేశారు. దీనిపై నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఉత్పత్తి చేస్తుంటే యాజమాన్యం మార్కెటింగ్ చేయడం లో విఫలం అవ్వడం వల్ల నేడు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నీరుకొండ రామచంద్రరావు, వై.మస్తానప్ప, బీఎస్ రాజు, ఎస్.ఎ.నాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# గాజువాక ఓటర్లు 3,12,809

**రాజకీయ పార్టీలకు ముసాయిదా ప్రతుల అందజేత**

గాజువాక: గాజువాక నియోజకవర్గంలో ఓటర్ల జాబితాల ప్రక్షాళన ప్రక్రియ పూర్తయింది. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల అనం తరం నియోజకవర్గంలో ఎంతమంది ఓటర్లున్నా రన్న విషయంపై అధికారులు తాజాగా ముసా యిదా జాబితాలను తయారు చేశారు. వాటి కాపీలను వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మంగళవారం అందజేశారు.

ప్రస్తుత జాబితాల ప్రకారం నియోజకవర్గం లో మొత్తం ఓటర్లు 3,12,809 మంది. అందులో పురుషులు 1,57,787 కాగా, మహిళలు 1,55,009 మంది. మరో 13 మంది ట్రాన్స్‌జెండర్లు. ఈ వివ రాలను నవంబర్ 4, 5 తేదీల్లో నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలవద్ద అందుబాటులో ఉంచాలని అధికారులు నిర్ణయించారు. ఓటర్లు తమ ఓటును జాబితాల్లో చూసుకోవడంతో పాటు కొత్తగా నమోదు చేసుకోవడం కోసం దరఖాస్తులను కూడా స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఓటర్ల జాబితాల ప్రక్షాళన ప్రక్రియను గతేడాది జనవరి 6న ప్రారంభించి ఈ ఏడాది జులై 31 వరకు కొన సాగించిన విషయం తెలిసిందే. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఏడాదిన్నరకు పైగా ఓటర్ల జాబితాలపై సంబంధిత సిబ్బంది ఇం టింటి సర్వే నిర్వహించారు. ఇక్కడి ఓటర్లలో శాశ్వ తంగా వలస వెళ్లినవారికి ఫారం బీ నోటీసులు, డబుల్ ఎంట్రీ ఓటర్లకు ఫారం ఏ నోటీసులను జారీ చేశారు. వారితో పాటు మృతి చెందిన వారిని కూడా గుర్తించి తొలుత 34,256 మంది ఓట్లను జాబితాల నుంచి తొలగించిన అధికారులు వాటిపై అభ్యంత రాలను కూడా స్వీకరించారు. అభ్యంతరాల పరి శీలన అనంతరం తుది జాబితాలను రూపొందిం చి, ఆ కాపీలను రాజకీయ పార్టీల నాయకులకు అందజేశారు.

**స్పెషల్ క్యాంపెయిన్‌ను వినియోగించుకోవాలి**

ముసాయిదా ఓటర్ల జాబితాలను నవంబర్ 4, 5 తేదీల్లో నియోజకవర్గంలోని 302 పోలింగ్ కేంద్రా ల్లోను అందుబాటులో ఉంచనున్నట్లు గాజువాక ఓటర్ల నమోదు అధికారి (ఈఆర్వో) డి.లక్ష్మారెడ్డి తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా బీఎల్వోలు అన్ని పోలింగ్ బూత్‌లలోను ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అం దుబాటులో ఉంటారని తెలిపారు. గుర్తింపు పొం దిన ప్రతీ రాజకీయ పార్టీ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక బీఎల్ఏను నియమించాలని కోరారు. సమావే శంలో జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, పెదగంట్యాడ తహసీల్దార్ రమాదే వి, జీవీఎంసీ అధికారులు ప్రసాద్‌బాబు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్వో లక్ష్మారెడ్డి


పాల్గొన్న నాయకులు, బీఎల్వోలు

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

గాజువాక: ఐసీడీఎస్ పెందుర్తి ప్రాజెక్టు పరిధిలోని గాజువాక క్లస్టర్‌లో గల మూడు అంగన్‌వాడీ కేం ద్రాల్లో అంగన్‌వాడీ సహాయకుల భర్తీకి ఆ సంస్థ అధికారులు నోటిఫికేషన్‌ను జారీ చేశారు. 67వ వార్డులోని సాయిరామ్‌నగర్, జోగవానిపాలెం అం గన్‌వాడీ కేంద్రంలోను, 77వ వార్డులోని మురబాయి అంగన్‌వాడీ కేంద్రంలో ఈ పోస్టులను భర్తీ చేయను న్నట్టు ఐసీడీఎస్ పెందుర్తి ప్రాజెక్టు అధికారి నీలవేణి తెలిపారు. స్థానికంగా స్థిరనివాసం కలిగిన వివాహిత మహిళలు మాత్రమే ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకో వాలని పేర్కొన్నారు. పదో తరగతి పాసై 21 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు గలవారు అర్హులని తెలి పారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు విద్యా ర్హత, నివాస, వివాహ తదితర ధ్రువీకరణ పత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించి నవంబర్ 1 నుంచి ఏడో తేదీ సాయంత్రం ఐదు గం టలలోపు ఐసీడీఎస్ కార్యాలయంలో అందజే యాలని తెలియజేశారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు, నిర్దేశిత ధ్రువపత్రాలు, వివరాలు లేని దరఖాస్తులను పరిశీలించబోమని స్పష్టం చేశారు.

## ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**నెట్‌బాల్ క్రీడల్లో పాల్గోనున్న కణితి విద్యార్థులు**


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కూర్మన్నపాలెం: నవంబర్‌లో నిర్వహించనున్న 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల భీమిలిలోని సన్ స్కూల్లో నిర్వహించిన నెట్‌బాల్ సెలక్షన్స్ ట్రయల్స్‌లో ఉమ్మడి విశాఖ నుంచి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ పోటీల్లో కణితి జెడ్పీ హైస్కూల్ నుం చి అండర్-17 బాలబాలికల విభాగంలో జి.రాకే ష్, ఎస్.రోహిత్‌నాయుడు, డి.హేమంత్, డి.చం దన, జె.ప్రణతి, ఎల్.భాగ్యవి ఎంపికైనట్లు పీడీ మన్నాజీ తెలిపారు. అండర్ 14 విభాగంలో కె.దే వి, ఎస్.రిషిత, ఎం.దుర్గ, ఎల్.డేవిడ్ ఎం పికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు బి.సూర్యప్రకాష్ అభినందించారు. కార్యక్రమంలో నారాయణ రావు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య భారతావని రూపశిల్పి పటేల్

- జయంతి వేళ ఉక్కు మనిషికి ఘన నివాళులు
- అంతటా ఏక్తా దివస్ ర్యాలీలు


జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహిస్తున్న విజ్ఞాన్ విద్యార్థులు


ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిస్తున్న దువ్వాడ వీఎస్ఈజెడ్ డీసీ శ్రీనివాసరావు

అగనంపూడి: స్వాతంత్ర్యం అనంతరం జరిగిన పరి ణామాల నేపథ్యంలో.. సమైక్య భారతదేశ నిర్మాణం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే సాధ్య మైందని దువ్వాడ వీఎస్ఈజెడ్ జోనల్ డెవలప్‌మెం ట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాసరావు అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా దువ్వాడ వీఎస్ఈజె డ్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పరిపాలనా భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఏక్తా దివస్ ప్రమాణం చేశారు. నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 560 చిన్న చిన్న రాజ్యాలు, సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి పటిష్టమైన భారతదేశం నిర్మాణానికి పటేల్ పాటుపడ్డారన్నారు. విశాల భార తదేశం నిర్మాణంలో ఆయన పాత్ర ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్లు రోషిని అపరంజి కొరాటి, ఆర్.ఎ.ప్రవీణ్, కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ వరప్రసాద్ వర్మ, ఇతర అధికా రులు పాల్గొన్నారు.

**విజ్ఞాన్ విద్యార్థుల ర్యాలీ**

అగనంపూడి: భారతదేశ సమైక్యత, సమగ్రత కోసం భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరిం గ్ కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతం త్ర్య భారతదేశంలో ప్రాంతాల మధ్య ఉన్న వైషమ్యా లను రూపుమాపి ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహా నాయకుడు పటేల్ అన్నారు. యువత ఆయన అడుగుజాడలో నడుచుకొని దేశ సమైక్యతను కాపా డేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల సీఈవో శ్రీకాంత్, ప్రిన్సిపాల్ జె.సుధాకర్, ఎస్ఎస్ఎస్ పీవో సుందర్‌రామమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### 'టీడీఆర్ దస్త్రాల పరిశీలనకు అనుమతివ్వాలి'

ఉక్కునగరం: జీవీఎంసీ ద్వారా జారీ అయ్యే టీడీఆర్ దస్త్రాల పరిశీలనకు అనుమతి ఇవ్వాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు జీవీఎంసీ కమిషన ర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం కమి షనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2020 నుం చి నేటి వరకు జీవీఎంసీ ఇచ్చిన టీడీఆర్‌లలో అనేక అక్రమాలు జరిగాయని తమ దృష్టికి వచ్చినందున వాటిని పరిశీలించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

### పూర్తిస్థాయిలో రహదారి విస్తరణకు వినతి


కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, ఇల్లపు ప్రసాద్

అగనంపూడి: జాతీయ రహదారి ఏడుమెట్ల మర్రి పాలెం కూడలి నుంచి హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రి మీదుగా ఇ.మర్రిపాలెం వరకు రహదారిని పూర్తిస్థాయి లో విస్తరించాలని ఫార్మాసిటీ నిర్వాసిత సంఘం నాయకుడు ఇల్లపు ప్రసాద్ కలెక్టర్ మల్లికార్జునను కోరారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి ద్వారా ఆయనకు వినతి పత్రం సమర్పించారు. గతంలో ఫార్మాసిటీ నిర్వాసిత మేజర్ సన్స్‌కు పట్టాలివ్వగా 40 మందికి బయోమెట్రిక్ సమస్య వల్ల పెండింగ్‌లో పెట్టారని, వాటిని విడుదల చేసి,నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. దీని పై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## 'ఉక్కు' ఉద్యోగులకు వీడ్కోలు


స్టీల్‌ప్లాంట్ ఉద్యోగిని సత్కరిస్తున్న కోక్‌ఓవెన్ విభాగాధిపతి దుర్గాప్రసాద్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ నుంచి పదవీ విరమణ చేస్తున్న 36 మంది ఉద్యోగులకు ఆయా విభాగాల్లో ఘనంగా వీడ్కోలు పలికారు. కోక్‌ఓవెన్స్ విభాగంలో మంగళవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం లో ఉద్యోగులు జి.వి.వి.సత్యనారాయణ, సీహెచ్. కొండలరావుకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన విభాగా ధిపతి ఎం.వి.ఎస్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యో గుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు కొమ్ము ప్రసాద రావు, ఎ.శ్రీధర్, కె.ఆనందకుమార్, సీ ప్రధాన కార్యదర్శి కె.వి.డి.ప్రసాద్, జీఎంలు జి.బి.శ్రీనివా సరావు, ఎ.కె.సింగ్, ఎస్.కె.సిన్హా, డీజీఎంలు కె.శ్రీ నివాసరావు, శేషగిరి, మురళీకృష్ణ, ఫణేంద్రుడు, నూకరాజు, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం


స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఆదినారాయణ

ఉక్కునగరం: ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని స్టీల్‌ప్లాంట్‌లో ఘనంగా నిర్వహిం చారు. సెక్టార్-11 నుంచి మెయిన్ గేటు వరకు పలు సెక్టార్లలో జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినా రాయణ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముం బై నగరంలో ఆవిర్భవించిన నాటి నుంచి కార్మిక వర్గ హక్కుల పరిరక్షణే ఆశయంగా ఏఐటీయూసీ పని చేయడం ప్రారంభించిందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అంగీకరించేది లేదని, ఇందుకోసం పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్య క్రమాల్లో నాయకులు కె.ఎస్.ఎన్.రావు, జె.రామకృ ష్ణ, మసేనురావు, నర్సింగరావు, నరేష్‌కుమార్, రాజబాబు, టి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక హక్కుల సాధనకు కృషి**

పెదగంట్యాడ: కార్మిక హక్కుల సాధనకు ఏఐటీ యూసీ కృషి చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా నాయ కుడు కసిరెడ్డి సత్యనారాయణ అన్నారు. ఏఐటీ యూసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జెండాను ఆవిష్కరిం చారు. ఎల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జి.ఆనంద్, పెదపూడి దుర్గారావు, పల్లెటి పోలయ్య, కె పోతన్న పాల్గొన్నారు.

**బీహెచ్‌ఈఎల్‌లో..**

అక్కిరెడ్డిపాలెం: ఏఐటీయూసీ వ్యవస్థాపక దినో త్సవం సందర్భంగా భెల్ గుర్తింపు యూనియన్ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేశారు.

## ఉక్కు ఉద్యమం మరో మైలురాయి


దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు, కార్మికులు

కూర్మన్నపాలెం: అకుంఠిత దీక్షతో కార్మికుల భవి ష్యత్తు కోసం చేస్తున్న ఉక్కు ఉద్యమం దేశంలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్న పాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహి స్తున్న దీక్షలు మంగళవారానికి 992వ రోజుకు చేరుకు న్నాయి. దీక్షలో సంస్థకు చెందిన కోక్‌ఓవెన్ విభాగ కార్మికులతో పాటు ఉక్కు నిర్వాసితులు పాల్గొని కేం ద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తుల చేతికి ఇస్తే కార్మికుల భవిష్యత్తు ఏం టని ప్రశ్నించారు. కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. దేశంలో అగ్రగామిగా నిలిచిన విశాఖ ఉక్కును చిన్న చూపు చూడడం సరి కాదన్నారు. వెంటనే స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వరంగంలోనే కొనసాగుతుందనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## నడక, పరుగు అలవాటు పెంచేందుకే ఫ్రీడమ్ రన్


ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న వాసీవా, ఏపీఐఐసీ ఐలా, డీఐసీ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్‌లోని విశాఖపట్నం ఎంఎస్ ఎంఈ - డీఎఫ్‌వో ఆధ్వర్యంలో ఏపీఐఐసీ ఐలా, వాసీవా, డీఐసీ సంయుక్తంగా ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 4.0ను నిర్వహించాయి. మంగళవారం ఆటోనగర్ వాసీవా భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 40 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. ఎంఎస్ఎంఈ ఏడీ చంద్రమౌళి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్స వం, గాంధీ జయంతిల ప్రాముఖ్యతను పురస్కరిం చుకుని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ 2020లో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ ప్రారంభిం చిందని చెప్పారు. మెరుగైన ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ప్రజల్లో నడక, పరుగు అలవాటును పెంపొందించ డమే ఈ రన్ లక్ష్యం అన్నారు. ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ నాల్గవ ఎడిషన్ ఈ సంవత్సరం స్వచ్ఛ భారత్, స్వాస్థ్య భారత్ థీమ్‌తో ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్‌గా అక్టోబర్ 1 నుంచి 31 వరకు నిర్వ హించినట్టు తెలిపారు. ఎంఎస్ఎంఈ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బి.ఎ.ఎ.వి.ప్రభాకర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు ఎస్.ఎల్.ఎన్. కుమార్, వీరయ్య, రేవతి, వినోద్, సుబ్బారావు, సన్యాసిరావు, ఐలా చైర్మన్ రఘు, వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, డీఐసీ జీఎం సీహెచ్ గణపతి, ఫ్యాప్సీ అధ్య క్షుడు మురళీ కృష్ణ, వాసీవా ప్రతినిధులు రాంప్రసాద్, పర్చూరు ప్రభాకర్, అనార్‌బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా వాకథాన్


వాకథాన్ ప్రారంభిస్తున్న సీఎండీ, డైరెక్టర్లు

ఉక్కునగరం: విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్-2003లో భాగంగా స్టీల్‌ప్లాంట్‌లో మంగళవారం నిర్వహిం చిన వాకథాన్ ఉత్సాహంగా జరిగింది. స్పోర్ట్స్ విభాగం, విజిలెన్స్ విభాగాలు సంయుక్తంగా ఈ వాకథాన్ నిర్వహించాయి. స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ కరుణ రాజు, ఉక్కు మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ రాయ్, కుద్రేముఖ్ ఐరన్ కం పెనీ లిమిటెడ్ సీఎండీ టి. సమీనాథన్, మోయిల్ సీఎండీ ఎ.కె. సక్సేనా, స్టీల్‌ప్లాంట్ డైరె క్టర్లు డి.కె.మొహంతి, పాండేలు జెండా ఊపి వాక థాన్ ప్రారంభించారు. అనంతరం గాల్లోకి బెలూన్లు వదిలారు. ఉక్కు స్టేడియం నుంచి సెక్టర్-6 అంబే డ్కర్ పార్కు వరకు వాకథాన్ సాగింది. కార్యక్రమం లో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రవీంద్రబాబు నియామకం



ఉక్కునగరం: కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ (సీఆర్వో) జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శిగా స్టీల్‌ప్లాంట్ అధికారి లింగాల రవీంద్రబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు జాతీయ అధ్యక్షుడు నవీన్ అగర్వాల్ నుంచి మంగళవారం అధికారిక ఉత్తర్వులు అందాయి. రవీంద్రబాబు 2021 నుంచి కన్జ్యూమర్ రైట్స్ అసోసియే షన్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు.

# అందరికీ ఆరోగ్యం.. సీఎం లక్ష్యం

**ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**


మహిళకు మందులు అందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి


రక్త పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి నాణ్య మైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 69వ వార్డు వెంకటేశ్వర కాలనీ గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబి రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిన సీఎం జగన్ తండ్రికి తగిన తనయుడిగా నిలిచారన్నారు. ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా పేదలకు వైద్యసేవలను మరింత చేరువ చేశారన్నారు. దేశం యావత్తు జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రశంసిస్తోందన్నారు.

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చైతన్య, ఆప్త మాలజిస్ట్ అక్షిత, ఈఎన్‌టీ డాక్టర్ ఎం.నాగరాజు, జనరల్ సర్జన్ బి.కిరణ్ కుమార్, గైనకాలజిస్ట్ ఎం .సుజాత, డెంటిస్ట్ శరత్ చంద్ర పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో 69వ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగ లపాటి యువశ్రీ, వార్డు మహిళా అధ్యక్షురాలు కమరున్నీసా బేగం, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు వీర్రాజు, నాయకులు కాకి అప్పల రెడ్డి, సాలాపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**74వ వార్డులో 275 మందికి వైద్యసేవలు**

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు వెంపల్లనగ ర్‌లో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాగిరెడ్డి ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం పని చేస్తోందన్నారు. డబ్బుల్లేని కారణంగా ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుడదని ఇంటింటికీ వైద్య సిబ్బందిని పంపించి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే అమలు చేశారని చెప్పారు. శిబిరంలో 275 మందికి నలుగురు వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు, ఇతర పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, జోనల్ కమిషనర్ పి.సింహాచలం, ఏఎంవోహెచ్ కిరణ్‌కుమార్, రామ నారాయణ, వెంకటరావు, వెంపల్లనగర్ అధ్యక్షుడు గల్లా శంకర్‌సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు పరీక్షలు చేసి, మందులు అందజేస్తున్న వైద్యులు


వెంపల్లనగర్‌లో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, కార్పొరేటర్ వంశీరెడ్డి

### ఇందిరాగాంధీ సేవలు మరువలేం


ఇందిరాగాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ముత్యాలు

పెదగంట్యాడ: భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేమని కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జి జెర్రిపోతుల ముత్యాలు అన్నారు. ఇందిరా గాంధీ వర్ధం తి సందర్భంగా నడుపూరులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యరబాల భూలోక, ఎం.వర్మ, ఎస్.వీరరావు, కట్టా అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.

### పీసీసీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణ



గాజువాక: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ ప్రధా న కార్యదర్శిగా గాజువాకకు చెందిన న్యాయవాది బి.వి.ఎం.కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ శాస్త్రి జంధ్యాల నుంచి ఉత్తర్వులు అందాయి.